GHMC hmda TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ THE మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
శనివారం 28-6-2025 | పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

# తుర్కయంజాల్‌లో

# అధికారుల ఇష్టారాజ్యం..!

## పాలకవర్గం లేకపోవడంతో ఆడిందే ఆట, పాడిందే పాట

## గతంలో కమిషనర్ సస్పెన్షన్ కే కారణమైన భవనం






**ఇప్పుడు అదే భవనానికి మరోసారి అక్రమ అనుమతులు?**

**అనుమతులిచ్చారా? లంచాలు తీసుకున్నారా?**

**పెద్ద ఎత్తున ముడుపులు చేతి మారినట్టు ఆరోపణలు**

**విచారణ జరిపితే పెద్ద తిమింగలాలు బయటపడే ఛాన్స్**

**చర్యలు తీసుకోవాలని స్థానికుల డిమాండ్**

క్రైమ్ మిర్రర్, రంగారెడ్డి జిల్లా బ్యూరో

తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలో అధికారుల ఇష్టారాజ్యం కొనసాగుతోంది. పురపాలిక పాలకవర్గం లేకపోవడంతో అధికారులు ఆడిందే ఆట, పాడిందే పాటగా ఇక్కడి పరిస్థితి మారిపోయింది. మున్సిపాలిటీలో తాజాగా వెలుగు చూసిన ఓ ఘటన అధికారులు అవినీతిని బహిర్గతం చేస్తోంది. మున్సిపల్ కమిషనర్ సస్పెన్షన్ కే కారణమైన ఓ భవనం నిర్మాణానికి ఇప్పటి అధికారులు మళ్లీ అనుమతులివ్వడం విస్తుగొలుపుతోంది. కోర్టులో కేసు నడుస్తున్న భవనానికి అధికారులు ఎలా అనుమతి ఇచ్చారని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.టీఎస్ బీపాస్ నిబంధనలకు విరుద్ధంగా అదనపు అంతస్తు నిర్మాణానికి మాన్యువల్‌గా అనుమతులిచ్చారన్న కారణంతో గతంలో తుర్కయంజాల్ కమిషనర్‌గా ఉన్న షఫీ ఉల్లాను రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. కమ్మగూడ 18వ వార్డులోని సీలింగ్ ల్యాండ్ సర్వేనంబర్ 253, 254/ఏలోని ప్లాటు నంబర్ 18 లో గల 299 గజాలకు స్టిల్ట్ ప్లస్ 3 భవన నిర్మాణ కోసం టీఎస్ బీపాస్ ద్వారా దరఖాస్తు చేసుకున్నారు. అదనపు అంతస్తు కోసం కమిషనర్‌ను భవన యజమాని కలవడంతో నిబంధనలకు విరుద్ధంగా మాన్యువల్‌గా నాలుగో అంతస్తుకు అనుమతులిచ్చినట్లు తేలింది. దీంతో అప్పటి కమిషనర్ షఫీఉల్లా సస్పెండయ్యారు. ఇప్పుడు అదే భవన నిర్మాణానికి మున్సిపల్ అధికారులు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. భవన నిర్మాణ పనులు చకచకా కొనసాగుతున్నాయి. కాగా, రాజకీయ ఒత్తిళ్ల కారణంగా అనుమతులు లేకుండానే నిర్మాణ పనులు కొనసాగుతున్నాయన్న గుసగుసలు వినబడుతున్నాయి. ఆ భవన యజమాని పెద్ద బిల్డర్ కావడంతో స్థానిక రాజకీయ నాయకులకు, అధికారులకు పెద్ద ఎత్తున ముడుపులు ముట్టజెప్పారన్న ఆరోపణలున్నాయి. ఉన్నతాధికారులు మరోసారి విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఒకవేళ అవినీతి బహిర్గతమైతే పెద్ద పెద్ద తిమింగలాలు బయటపడే అవకాశం ఉందని, కొందరు అధికారులు మళ్లీ సస్పెండయ్యే ఛాన్స్ ఉందని నిపుణులు చెబుతున్నారు.

# ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించాలి





**గండిపేట్(క్రైం మిర్రర్):** ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించాలని ప్రతి బస్తీ నుంచి మాదిగలను పెద్ద ఎత్తున పాల్గొనేల కృషి చేయాలని ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జ్ మాసాయిపేట యాదగిరిమాదిగ అన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలార్‌దేవ్‌పల్లి డివిజన్‌లోని ప్రేమావతిపేట్ గ్రామంలో ఎమ్మార్పీఎస్ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు పోతురాజుయాదయ్య మాదిగ, నాన్నగారి రాంచందర్ మాదిగ, జై భీమ్ జైరామ్ సంఘం భవనంలో అధ్యక్షులు గోల్కొండ రాజుకుమార్‌మాదిగ, ప్రధాన కార్యదర్శి ఎడ్లకాడి సూర్యంమాదిగల సమక్షంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా యాదగిరిమాదిగ పాల్గొని మాట్లాడుతూ మాదిగలమని చెప్పుకునేందుకు బాధపడ్డస్థాయి నుంచి మాదిగలమని చెప్పుకోనే గొప్ప స్థాయికి రావడానికి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణమాదిగ పోరాట ఫలితమేనన్నారు. ముప్పైఏండ్ల పోరాటంలో అనేక రకాల ఇబ్బందులు, అణచివేతలు, నిర్భంధాలు, అరెస్టులను, జైలు జీవితాలు భరించి జాతికి న్యాయం కోసం అలుపెరగని పోరాటంతో అంటరాని మాదిగ జాతిని దేశంలోనే అగ్రస్థానంలో నిలబెట్టిన చరిత్ర మందకృష్ణ మాదిగదన్నారు. ఎమ్మార్పీఎస్ ప్రేమావతిపేట్ గ్రామ అధ్యక్షులుగా ఎడ్లకాడి చంద్రశేఖర్‌మాదిగ, ప్రధాన కార్యదర్శిగా గోల్కొండ శ్రీహరిమాదిగ, ఉపాధ్యక్షులుగా కాసారం మహేష్‌మాదిగ, మంగళారం బాబురావుమాదిగ, కోశాధికారిగా కవ్వగూడెం జనార్ధన్‌మాదిగ, జాయింట్ సెక్రటరీలుగా జి.అక్షయ్‌మాదిగ, ఎ.సూర్య, అంకిత్‌మాదిగ, మెంబర్స్‌గా గోల్కొండ ద్వారకేష్‌మాదిగ, బండారి వికాస్‌మాదిగ, దాసరి ప్రేమ్‌సాగర్‌మాదిగ, గొల్లపల్లి అనిరుద్ మాదిగ, ఎరుకలి నర్సింగ్‌రావుమాదిగ, గడ్డం హరి మాదిగలను నియమించారు. ఈ కార్యక్రమంలో గోల్కొండ లేవిరాజ్‌మాదిగ, బీఆర్ సుమన్‌మాదిగ, ఆగపల్లి నర్సింహ్మామాదిగ, గడ్డం చింటుమాదిగ, ఎడ్లకాడి అనిల్‌మాదిగ, టి.మోజెస్‌మాదిగ తదితరులు పాల్గొన్నారు.



## పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించిన బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ బి.శరత్‌చంద్ర



**గండిపేట్(క్రైం మిర్రర్):** కమీషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ ఆదేశాల మేరకు 100 రోజుల ప్రణాళికలో భాగంగా శుక్రవారం బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ బి.శరత్‌చంద్ర అధ్యక్షతన ప్రజలకు పలు విషయాలపై అవగాహన కల్పించారు. 4వ డివిజన్‌లోని ఫోర్ట్ వ్యూ అపార్ట్‌మెంట్‌లో తడి, పొడి, హానికర చెత్తపై కాలనీ ప్రజలకు అవగాహన కల్పించపారు. 2వ డివిజన్‌లో గాయత్రీనగర్ కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రై నేజీ క్లీనింగ్ ప్రక్రియను పరిశీలించారు. హిమగిరినగర్ కాలనీలో దోమల లార్వ ఎదుగుదలను నియంత్రించేందుకు ఆయిల్ బాల్స్ వేయించారు. 3వ డివిజన్‌లోని మాధవినగర్‌లో నిర్మాణం అవుతున్న సీసీ రోడ్డు పనులను పరిశీలించి నాణ్యతతో సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈఈ జి.యాదయ్య, ఏఈఈ వి.రాజ్‌కుమార్, జి.వెంకట్‌రెడ్డి, వార్డు ఆఫీసర్ డి.మధుసూధన్, బిల్ కలెక్టర్లు, వర్క్ ఇన్‌స్పెక్టర్లు, శానిటరీ జవాన్లు తదితరులు పాల్గొన్నారు.

## శిక్షణ ముగించుకున్న కె.సూర్యప్రకాష్‌కు సర్టిఫికెట్

**గండిపేట్(క్రైం మిర్రర్):** ఢిలీల్లో బీఎల్‌వోలకు, బీఎల్‌వో సూపర్‌వైజర్‌లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ పాల్గొన్న పూర్తి చేసిన వారికి అధికారులు శుక్రవారం సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. కార్పొరేషన్ నుంచి జూనియర్ అసిస్టెంట్ కె.సూర్యప్రకాష్ ట్రైనింగ్ పూర్తి చేసుకోని సర్టిఫికెట్ అందుకోవడం జరిగిందని తెలిపారు.







## మైలార్‌ధేవ్‌పల్లి డివిజన్‌లో ఘనంగా పూరి జగన్నాథ్ రథయాత్ర

**గండిపేట్(క్రైం మిర్రర్):** రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని మైలార్‌దేవ్‌పల్లిలో పూరి జగన్నాథ్ రథయాత్ర పండుగను పురస్కరించుకోని డివిజన్ కాటేదాన్ దేవాలయంలో పూరి జగన్నాథ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జ్, డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి ఆలయ కమిటీ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కాటేదాన్ హనుమాన్ దేవాలయం నుంచి లక్ష్మీగూడా హౌసింగ్ బోర్డులోని శ్రీ పూరి జగన్నాథ్ ఆలయం వరకు సాగిన రథయాత్రలో పాల్గొన్నారు. వేల సంఖ్యలో భక్తులు పాల్గొని అంగరంగ వైభవంగా నిర్వహించుకున్నారు. దేవుడి ఆశీస్సులతో చల్లని దీవెనలతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో పాడి పంటలతో జీవితాంతం ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా బందోబస్తు నిర్వహించిన పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ను శ్రీనివాస్‌రెడ్డి, డివిజన్ ప్రెసిడెంట్ పాండుయాదవ్, మన్మోహన్‌రెడ్డి, గయదర్, అభిమన్యు, పొప్పట్ మున్నా, ఎన్ను శంకర్‌రెడ్డి, రమేష్‌రెడ్డి, జగన్నాథ్ కమిటీ సభ్యులు, ముఖ్య నాయకులు, భక్తులు వేల సంఖ్యలో పాల్గొన్నారు.





# వీధి కుక్కలు,కోతుల నుండి మూగ జీవాలు,ప్రజల ప్రాణాలను ప్రభుత్వమే కాపాడాలి

- కుక్కల దాడిలో చనిపోయిన గొర్రెలకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలి
- జిఎంపిఎస్ జిల్లా అధ్యక్షులు దయ్యాల నర్సింహ్మా

**గుండాల క్రైమ్ మిర్రర్: యాదాద్రి భువనగిరి జిల్లా:** గ్రామాలలో వీధి కుక్కలు,కోతుల నుండి జీవాలను,ప్రజల ప్రాణాలను ప్రభుత్వమే కాపాడాలని గొర్రెల మేకల పెంపకందారుల సంఘం జిఎంపిఎస్ జిల్లా అధ్యక్షులు దయ్యాల నర్సింహ్మా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం జియంపిస్ గుండాల మండల సదస్సు వాసవి గార్డెన్లో గవ్వల కుమారస్వామి అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సంఘం జిల్లా అధ్యక్షుడు దయ్యాల నర్సింహ్మా హాజరై మాట్లాడుతూ కుక్కల దాడిలో చనిపోయిన గొర్రెలకు పదివేల రూపాయల చొప్పున ప్రభుత్వ నష్టపరిహారం చెల్లించాలన్నారు.గొర్రెల,మేకల పెంపకందారులకు గ్రామంలోని ప్రభుత్వ, బంచరాయి,పోరంబోకు భూములలో గొర్ల షెడ్లను ఏర్పాటు చేసుకునే అవకాశం కల్పించాలని,సీజనల్ వ్యాధులకు ఉచిత మందులు పంపిణీ చేయాలని కోరారు.గొర్రెలు,మేకలకు ప్రభుత్వం ఉచిత ఇన్సూరెన్స్ చేయాలని జీవో నెంబర్ 559 ప్రకారం ప్రభుత్వ భూములలో మేపుకోవడానికి జీవో ను గ్రామ స్థాయిలో అమలు చేయాలని కోరారు.అమ్మ తల్లి టీకాలను వెంటనే వేయించాలని,వీధి కుక్కల నుంచి గొర్లను,గొర్రెల కాపర్లను



కాపాడాలని,దొంగల నుండి గొర్రెలను కాపాడేందుకై మంద వద్ద పోలీస్ పెట్రోలింగ్ నిర్వహించాలని,గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని కోరారు.ప్రభుత్వం చేపట్టిన గొర్రెల పంపిణీ పథకాన్ని వెంటనే ప్రారంభించాలని చనిపోయిన గొర్రెల కారులకు ఎక్స్ గ్రేషియా 10 లక్షల రూపాయలకు పెంచాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిఎంపిఎస్ జిల్లా కార్యదర్శి మద్దేపురం రాజు,మాదరబోయిన నడిపి మల్లయ్య,బండ బుగ్గ రాములు,కాలి మల్లయ్య,దేవనబోయిన గోపాల్,కాలి దర్గ మల్లేశం,బట్టమేకల సత్తయ్య,కంబాల దేవేందర్,జిట్ట సత్తయ్య,ననుబాల రాజు,సీత క్రిష్ణ పాల్గొన్నారు.


# శ్రీరామనగర్ కాలనీలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

**రూ. 24 లక్షల వ్యయంతో పైప్లైన్ పనులు ప్రారంభం**

**క్రైమ్ మిర్రర్, ఎల్బీనగర్ :** హయత్ నగర్ పరిధిలోని మన్సూరాబాద్ డివిజన్‌లో తాగునీటి సమస్యను పరిష్కరించడంలో మరో కీలక ముందడుగు పడింది. శ్రీరామనగర్ కాలనీలో గత కొంతకాలంగా కొనసాగుతున్న తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి ముమ్మరంగా కృషి చేసి, రూ. 24 లక్షల వ్యయంతో నూతన తాగునీటి పైప్‌లైన్ పనులకు శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం సభ్యులతో పాటు జలమండలి అధికారులు, బీజేపీ కార్యకర్తలు, స్థానికులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నర్సింహ్మా రెడ్డి మాట్లాడుతూ డివిజన్ శివారు ప్రాంతాల్లో ఎన్నో ఇబ్బందులు ఉన్నా, నేడు శాశ్వత పరిష్కారాలు అందిస్తున్నందుకు హర్షం వ్యక్తం చేశారు. ఇటీవల జరిగిన కౌన్సిల్ సమావేశంలో తాగునీటి సమస్యను మేయర్ దృష్టికి తీసుకెళ్లగా, జలమండలి స్పందించి ఈ పనులు మంజూరు చేశారని తెలిపారు.

**ప్రజలతో కలిసి అభివృద్ధిపై**

ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా



నెరవేర్చుకుంటూ ముందుకు వెళ్తున్నామని, కాలనీవాసుల సహకారంతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు రమేష్, సక్రు నాయక్, స్థానికులు గొలుసు శ్రీనివాస్ రెడ్డి, కొత్త శ్రీనివాస్ రెడ్డి, తెన్నూరు శ్రీనివాస్, సామ మహేష్ రెడ్డి, ఆంజనేయులు గౌడ్, పి.శ్రీనివాసరావు, ఉగాది అంజయ్య, ఎడవల్లి నరసయ్య, ప్రభాకర్ గుట్ట తదితరులు పాల్గొన్నారు. బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.


# బిజెపి సీనియర్ నాయకుడు ఆరుట్ల వెంకటేష్ మరణం బాధాకరం

**సంతాపం తెలిపిన బిజెపి రాష్ట్ర, జిల్లా నాయకులు**

**సంస్థాన్ నారాయణపురం, జూన్ 27(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం చిమిర్యాల గ్రామానికి చెందిన భారతీయ జనతా పార్టీ మాజీ మండల ఉపాధ్యక్షులు ఆరుట్ల వెంకటేష్ యాదవ్ గత కొన్ని నెలలుగా అనారోగ్యంతో యశోద హాస్పిటల్, నిమ్స్ హాస్పిటల్ లల్లో చికిత్స పొందుతూ గురువారం రాత్రి 10 గంటలకు తుది శ్వాస విడిచారు. వెంకటేష్ విద్యార్థి దశనుండే జాతీయవాద భావజాలం కలిగిన వ్యక్తి పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనేవాడు.అతడికి కూతురు, కుమారుడు ఉన్నారు. తీవ్ర అనారోగ్య సమస్యల వల్ల చిన్నతనం లోనే వెంకటేష్ చనిపోవడంతో కుటుంబం సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు. చిమిర్యాల గ్రామంలో విషాద మాయమైనది. వెంకటేష్ మృతదేవాహానికి చిమిర్యాల బీజేపీ నాయకులు పూల మాల వేసి సంతపాన్ని తెలియజేసిన బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డా, గంగిడి మనోహర్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దోనూరు వీరారెడ్డి,బీజేపీ గ్రేటర్ హైదరాబాద్ మున్సిపాల్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి (మన్సురాబాద్ ),నవజీవన్ రెడ్డి (హయత్నగర్ ),బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి జక్కలి రాజు యాదవ్, జిల్లా



ఉపాధ్యక్షులు బచ్చనబోయిన దేవేందర్ యాదవ్, జిల్లా కౌన్సిల్ నంబర్ దాసోజు వెంకటాచారి. ఈ కార్యక్రమంలో గడ్డం స్వామి,వంగరి రఘు, సుర్వి వెంకటేశం గౌడ్, కేసాని యాదయ్య, ఉప్పల రమేష్, దండుగుల నగేష్,సుర్వి రవీందర్,కొత్త మాధవరెడ్డి, సుర్వి ప్రకాష్,బోడ శివ,సుర్వి దయాకర్,బోడ అనిల్,సుర్వి కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ఆలేరు టీజేయు మండల అధ్యక్షుడిగా కూళ్ల సిద్దులు

**ఆలేరు క్రైమ్ మిర్రర్: యాదాద్రి భువనగిరి జిల్లా:** తెలంగాణ జర్నలిస్టు యూనియన్ ఆలేరు మండల అధ్యక్షుడిగా కూళ్ల సిద్దులు ని ఏకగ్రీవంగా ఎన్నుకొని నియామక పత్రాన్ని అందజేసిన తెలంగాణ జర్నలిస్టు యూనియన్(టీజేయు) యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ షానూర్ బాబా ఈ సందర్భంగా సిద్దులుకి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం తెలంగాణ జర్నలిస్టు యూనియన్ జిల్లా అధ్యక్షుడు షానూర్ బాబా మాట్లాడుతూ జర్నలిస్టు సమస్యలపై టిజెయు పక్షాన నిరంతరం పోరాటం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్టు యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బోడ నరేష్, జిల్లా ఉపాధ్యక్షులు వంగరి శివకుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు మహమ్మద్ నబీ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరు శ్రద్ధ వహించాలి

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ ప్రత్యేక శ్రద్ధ వహించాలని, అనారోగ్యాలను ప్రాథమిక స్థాయిలోనే గుర్తిస్తే త్వరగా కోలుకోవడానికి అవకాశం ఉంటుందని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సరస్వతి తెలిపారు. కమీషనర్ మరియు డైరెక్టర్ ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ ఆదేశముల మేరకు 100 రోజుల ప్రణాళికలో భాగంగా శుక్రవారం నాడు బడంగ్ పేట్ నగర పాలక సంస్థ పరిధిలో కమిషనర్ పి. సరస్వతి అధ్వర్యంలో 26వ రోజు లో భాగంగా కార్పొరేషన్ కార్యాలయంలో హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి జాన్ కృపాకర్, డి ఈ వెంకన్న, ఆర్వో వేణుగోపాల్ రెడ్డి, మేనేజర్ నాగేశ్వరరావు, సానిటరీ ఇన్స్పెక్టర్ వంకాయల యాదగిర్, మెప్మా శంకర్, ఈ ఈ మౌనిక, వార్డు ఆఫీసర్లు, సానిటేషన్ సిబ్బంది. ఆర్పీలు, ఎస్ హెచ్ జి మహిళలు పోల్గోన్నారు.





**బిజెపి సీనియర్ నాయకులు వెంకటేష్ యాదవ్ మృతికి సంతాపం తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి**

**సంస్థాన్ నారాయణపురం, జూన్ 27(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూర మండల చిమిర్యాల గ్రామానికి చెందిన భారతీయ జనతా పార్టీ మండల మాజీ ఉపాధ్యక్షులు ఆరుట్ల వెంకటేష్ యాదవ్ అనారోగ్యంతో మృతి చెందాడు. వారి మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించిన నారాయణపురం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జక్కలి ఐలయ్య యాదవ్, చిమిర్యాల మాజీ సర్పంచ్ దోనూరు జైపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ కోన్ రెడ్డి నరసింహ, రాచకొండ రమేష్ బాబు, యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఉప్పల నాగరాజు, ఆంధ్రప్రభ రిపోర్టర్ కొండ శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాల నిర్మూలనకై అవగాహన సదస్సు

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల పట్టణం లోని యువత మద్యం, గంజాయి, పొగాకు వంటి చెడు వ్యసనాలకు అలవాటు పడి చెడు దోవ పడుతున్నారని చిట్యాల పోలీస్ గ్రహించి, నార్కట్ పల్లి సి ఐ కె.నాగరాజు, ఆధ్వర్యంలో చిట్యాల పట్టణంలోని పుర ప్రముఖుల తో అఖిలపక్షం సమావేశం నిర్వహించడం జరిగినది. ఇట్టి అఖిలపక్షం సమావేశంలో యువత చెడు మార్గంలో ప్రయాణించకుండా ఉండడానికి పురప్రముఖుల అభిప్రాయాలు సేకరించి యువత చెడు మార్గంలో ప్రయాణించకుండా ఉండడానికి తీసుకోవాల్సిన చర్యలపై పట్టణ పుర ప్రముఖులతో అభిప్రాయాలు సేకరించి చిట్యాల యువత చెడు మార్గంలో ప్రయాణించకుండా ఉండడానికి చిట్యాల పోలీస్ వారు అనేక నిర్ణయాలు తీసుకోవడం జరిగినది. డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లలో పట్టుబడిన వారిపై బహిరంగ ప్రదేశాలలో మద్యం తాగే వారి పై వాహనాలు నడిపే మైనర్ లపై ,అర్ధ రాత్రి అకారణంగా రోడ్లపై తిరిగే వారి పై, గంజాయి తీసుకునే వారిపై, అమ్మే వారి పై స్కూల్, కాలేజ్ లలో మైనర్ లను ప్రేమ పేరుతో మభ్య పెట్టే వారి పై, చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇట్టి కార్యక్రమంలో నార్కెట్పల్లి సిఐ కె నాగరాజు , చిట్యాల ఎమ్మార్వో కృష్ణ చిట్యాల ఎస్సై అమీన్ నసీహా ప్రజాప్రతినిధులు చిట్యాల మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి , కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు జడల చిన్న మలయ్య , కనకదుర్గ గుడి చైర్మన్ మారగోని ఆంజనేయులు , బి.ఆర్.ఎస్ పట్టణ అధ్యక్షులు పొన్నం లక్ష్మయ్య బిజెపి పట్టణ అధ్యక్షులు గుండాల నరేష్ సి.పి.ఎం జిల్లా కమిటీ మెంబర్ జిట్ట నగేష్ , మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.




# దారి తప్పిన బాల్యం-ఎవరిది తప్పు?



**చిన్న చేతుల్లో స్మార్ట్‌ఫోన్- ఆలోచనల్లో ఆందోళన**

**పిల్లల్లో నానాటికి పెరిగిపోతున్న నేర పూరిత స్వభావం**

**చిన్నతనంలోనే వ్యసనాలకు బానిసలైతే భవిష్యత్తు ఏమవుతుంది?**

**అనంతపూర్, జూన్ 27(క్రైమ్ మిర్రర్):** ఇటీవల జరిగిన కొన్ని సంఘటనలు మనల్ని తీవ్ర ఆవేదనలో ముంచుతున్నాయి. ఫోన్ ఇవ్వలేదని, మొబైల్ లో గేమ్ ఆడనివ్వలేదని 12, 14, సంవత్సరాల పిల్లలు ప్రాణాలు తీసుకోవడం, తన ప్రేమను అడ్డు వస్తుందని పదవ తరగతి బాలిక వాళ్ల తల్లిని చంపడం , వంటివి ఎన్నో సంఘటనలు నిత్యం నేటి సమాజంలో జరుగుతున్నాయి, వీటిని మనం ఎప్పుడైనా ఊహించామా? ఒక్కసారి ఆలోచించండి %-% ఏ వయసులో జీవితం ప్రారంభించాలో ఆ వయసులోనే జీవితం ముగింపు చూపడం ఎలాంటి ప్రమాదకర పరిస్థితికి సంకేతం?

**దీనికి బాధ్యులెవరు**

పిల్లలను చిన్నతనం నుండి పద్ధతిగా పెంచకుండా విలువలు నేర్పకుండా మంచి చెడు చెప్పకుండా పెంచితే వారు పెద్దవాళ్ళు అయ్యాక దాని పర్యవసానాలు చాలా ప్రమాదకరంగా ఉంటాయి అవి కుటుంబం మీదే కాకుండా సమాజం మీద కూడా చెడు ప్రభావాన్ని చూపిస్తాయి ఒకప్పుడు అమ్మ చందమామను చూపిస్తూ అన్నం తినిపించేది ఇప్పుడు మొబైల్ చూపిస్తూ తినిపిస్తుంది అదే వ్యసనంగా మారి పిల్లలలో మానసిక వైకల్యానికి దారి తీస్తుంది తల్లిదండ్రులు తమ ప్రశాంతత కోసం పిల్లలకు మొబైల్ ఫోన్లు అలవాటు చేస్తే భవిష్యత్ లో ఎవ్వరికీ ప్రశాంతత లేకుండా చేస్తున్నారనేది నిజం దానితో పాటు నేడు పాఠశాల, కళాశాలల స్థాయిలోనే పిల్లలు మత్తు పదార్థాలకు బానిసలుగా మారి టీనేజ్ వయసు కూడా దాటకుముందే అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడడం , నేరస్తులుగా మారడం అనేది కూడా ఆందోళన కలిగించే అంశం ఇది ప్రతీ ఇంట్లో, సమాజంలోనూ, దేశంలోని బలంగా చర్చించాల్సిన అంశం.

**బాల్యం భవిష్యత్తుకు పునాది**

బాల్యం అనేది ఒక వ్యక్తి జీవితానికి పునాది. అది బలంగా విలువలతో కూడి ఉంటేనే%॰% మనిషి మంచి జీవితాన్ని నిర్మించుకోగలడు కానీ అదే బాల్యం దారి తప్పితే జీవితం దిక్కుతెలియని దారిలో నడుస్తుంది. అదే కాకుండా కుటుంబం, సమాజం, దేశం కూడా దాని పర్యవసానాలు ఎదుర్కొంటుంది

ఒకప్పుడు మట్టిలో ఆడిన బాల్యం ఇప్పుడు స్క్రీన్‌లోనే బంధించబడింది. చెట్టు కింద కథలు విన్న ఆ రోజులు ఇప్పుడు ఆన్లైన్ ఆటలతో సాగిపోతోంది స్నేహితులతో పెట్టిన ముచ్చట్లు నవ్వుకున్న రోజులు ఇప్పుడు సోషల్ మీడియా మాయలో కనుమరువుతున్నాయి పిల్లలకు నీతి కథలు చెప్పేవారు



కరువయ్యారు, ఉమ్మడి కుటుంబాలు లేక పెద్ద వారి పర్యవేక్షణ లోపించి పిల్లలలో మానసిక వికాసాన్ని పెంపొందించే విధానం లోపించింది చిన్న వయసులో ఆత్మహత్యల యత్నాలు, నేర పూరిత స్వభావం ఈ పరిస్థితులన్నీ మాటల్లో చెప్పదగ్గవే కాదు%॰% గణాంకాలు కూడా చెబుతున్నాయిగణాంకాల చెబుతున్న కటిన నిజాలు

**ఇటీవల ఒక సంస్థ లెక్కల ప్రకారం**

12%-%17 ఏళ్ల వయసు పిల్లల్లో 26% మంది డిజిటల్ అడిక్షన్ బారినపడ్డారు

**వారిలో డిప్రెషన్ కేసులు కూడా 40% వరకు పెరిగాయి**

**డబ్ల్యూహెచ్వో హెచ్చరిక:**

రోజుకి 2 గంటలకంటే ఎక్కువ స్క్రీన్ టైమ్ వల్ల పిల్లల్లో మానసిక స్థిరతపై తీవ్రమైన ప్రభావం పడుతోంది దీని వలన మానసిక కుంగుబాటు, ఒంటరితనం , ఆత్మహత్య ఆలోచనలు కలుగుతాయి చైల్డ్ లైన్ నివేదిక ప్రకారం బాలలపై వేధింపుల కేసులు 300% వరకు పెరిగాయి యూ నే స్ ఫ్ లెక్కల ప్రకారం

భారతదేశంలో మత్తుపదార్థాల తొలిసారి వినియోగం వయస్సు సగటున 11.5 ఏళ్లు అంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు

**ఈ పరిస్థితికి బాధ్యులెవరు?**

తల్లిదండ్రుల నిర్లక్ష్యం పిల్లల్ని ఏడవకుండా ఉంచేందుకు ఫోన్ ఇవ్వడం ప్రేమను పంచకుండా స్క్రీన్‌ని ప్రత్యామ్నాయంగా ఉపయోగించడం ఎప్పుడూ బిజీగా ఉండి వారితో రోజుకు కొంత సమయం కూడా గడపకపోవడం, పిల్లలకు వ్యక్తిగత గదులు ఇచ్చి వాళ్ళు ఏం చేస్తున్నారు, ఎవరితో మాట్లాడుతున్నారు వంటివి పట్టించుకోవడం

**సమాజం %e% స్వచ్ఛంద సంస్థల పాత్ర**

కథా వేదికలు, ఆటల పండుగలు నిర్వహించాలి పల్లెల్లో పిల్లల క్లబ్‌లు, కథా వనాలు, గ్రంథాలయాలు ఏర్పాటుచేయాలి

**మానవతా సంస్థల ద్వారా చైతన్య కార్యక్రమాలు జరగాలి**

నేర రహిత సమాజాన్ని నిర్మించాలంటే చిన్నతనం నుండే పిల్లలకు విలువలు, సంస్కారం తో కూడిన నడవడికను అలవాటు చేయాలి బాల్యం మొగ్గ లాంటిది. దానిని ఎలా పెంచుతామో%॰% అలాగే అది వికసిస్తుంది. ప్రేమతో, సహనంతో, మంచి విలువలతో బాల్యాన్ని బలంగా తీర్చిదిద్దితే%॰% రేపటి సమాజం కూడా బాగుంటుంది. తిరిగిరానిది ఎంతో మధురమైనది బాల్యం దానిని వ్యసనాలకు బానిసలు లిమార్చుకొని భవిష్యత్తును అంధకారంగా మార్చుకోకండి నేటి బాలలే రేపటి దేశ భవిష్యత్తు అలాంటి భవిష్యత్తును కాపాడుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రులతో పాటు సమాజంలో ప్రతి ఒక్కరికీ, వ్యవస్థలకు వుంది బాల్యాన్ని జ్ఞాపకంగా మార్చుకోండి గాయంగా కాదు

**జి. అజయ్ కుమార్ వ్యక్తిత్వ వికాస నిపుణులు**

# హ్యాండ్ బ్యాగులో గంజాయి..!

**యువకుడి నుంచి 1.2కిలోలు స్వాధీనం..!**

**కేసు నమోదు చేసిన తాండూరు పోలీసులు...!**

**వివరాలు వెల్లడించిన డీఎస్పీ బాలకృష్ణారెడ్డి...!**



**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** హ్యాండ్ బ్యాగులో గంజాయితో పట్టుబడ్డ ఓ యువకుడిని తాండూరు పోలీసులు అరెస్టు చేశారు. శుక్రవారం తాండూరు పట్టణ పోలీస్టేషన్ లో స్థానిక డీఎస్పీ బాలకృష్ణారెడ్డి పట్టణ సీఐ సంతోష్ కుమార్ తో కలిసి కేసు వివరాలను వెల్లడించారు. శుక్రవారం సాయంత్రం తాండూరు పట్టణంలోని రైల్వే స్టేషన్ లో సీఐ సంతోష్ కుమార్ ఎస్ఐ అంబర్యా, సిబ్బందితో కలిసి తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలో ఓ యువకుడు అనుమానాస్పదంగా కనిపించడంతో అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద ఉన్న హ్యాండ్ బ్యాగును పరిశీలించగా అందులో 1.2కిలో ఎండు గంజాయి లభించింది. వెంటనే యువకున్ని అదుపులోకి తీసుకుని విచారించగా యాలాల మండలం రాస్నం గ్రామానికి చెందిన లాల్ మహమ్మద్ అని గుర్తించారు. వెంటనే అదుపులోకి తీసుకుని పోలీస్టేషన్ కు తరలించారు. పూర్తి విచారణ చేపట్టి కేసు నమోదు చేసినట్లు డీఎస్పీ బాలకృష్ణారెడ్డి తెలిపారు. స్వాధీనం చేసుకున్న 1.2కిలో గంజాయి రూ. 30వేలు విలువ ఉంటుందని తెలిపారు. అదేవిధంగా ఎవరైనా గంజాయి విక్రయాలకు పాల్పడుతున్నట్లు తెలిస్తే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఈ తనిఖీలో పాల్గొన్న హెడ్ కానిస్టేబుళ్లు అంజద్, శివకుమార్, కానిస్టేబుళ్లు సాయప్ప, షబ్బీల్ లను డిఎస్పీ అభినందించారు.

# ఆధైర్య పడవద్దు నిరుత్సాహానికి గురికావద్దని..

**ముఖ్య కార్యకర్తల సమావేశంలో**

**కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చలమల్ల కృష్ణారెడ్డి**



**సంస్థాన్ నారాయణపురం, జూన్ 27(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం దామరలోని వ్యక్తిగత క్యాంపు కార్యాలయం నందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ముందు జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా కార్యకర్తలకు దిశానిర్దేశం చేస్తూ..... కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ.... ఎన్నికలకు సన్నద్ధం కావాలని కార్యకర్తలకు సూచించారు. నాయకులు కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా పనిచేస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి అని తెలియజేస్తూ... అందరూ భేదాభిప్రాయాలు పక్కనపెట్టి కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం పనిచేయాలని తెలియజేశారు... ప్రభుత్వ పథకాల అమలులో ఎలాంటి లోటుపాటులు లేకుండా అర్హులకు అందేలా కృషి చేయాలని నాయకులకు కార్యకర్తలకు తెలియజేశారు. కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని వారి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని తెలియజేస్తూ ఎవరు..ఆధైర్య పడవద్దు... నిరుత్సాహానికి గురికావద్దని. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటుందని తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో గెలుపు కోసం అహర్నిశలు కష్టపడిన కార్యకర్తలకు రేపు జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో అభ్యర్థులుగా అవకాశం కల్పించి.... కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల అభివృద్ధికి పాటుపడాలని మరియు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక విషయంలో అవకతవకలను గుర్తించి లబ్ధిదారులకు న్యాయం చేయాలని అలాగే వర్గ భేదాలకు తావులేకుండా చూడాలని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి తెలియజేశారు. ఎమ్మెల్యే దృష్టికి రాకుండా...మండల స్థాయిలో కొందరు నాయకులు సంక్షేమ పథకాల అమలులో తలదూరుస్తూ భూ వివాదాలలో జోక్యం చేసుకుంటూ.... అధికారులను ఇబ్బంది పెడుతూ చలామణి అవుతున్నారు... కాంగ్రెస్ పార్టీని బలహీనపరుస్తున్నారు ఇలాంటి విషయాలను ఏమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ఎప్పుడు ప్రోత్సహించరని కార్యకర్తలు తెలుసుకోవాలన్నారు. ఈ సమావేశంలో... మండల నాయకులు గూడూరు వెంకటరెడ్డి, రాసమల్ల యాదయ్య, బిట్టు సత్యనారాయణ, చాపల నరసింహ సిలివేరు నరసింహ , చిక్క నరసింహ, మైలారం రాములు, సింగు సంజీవరెడ్డి,చాడ శ్రీను,యాదయ్య, తదితరులు పాల్గొన్నారు

# కురుబల సంక్షేమానికి తోడ్పాటు అందించండి

**- కురువ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్పను మర్యాదపూర్వకంగా కలిసిన... ఆవుల కృష్ణయ్య**



**అనంతపురం, జూన్ 27(క్రైమ్ మిర్రర్):** కురవ కార్పొరేషన్ చైర్మన్ హోదాలో జిల్లాకు మొట్టమొదటిసారిగా వచ్చిన సందర్భంగా మాసినేని గ్రాండ్ హోటల్లో శుక్రవారం కురవ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్పను మర్యాదపూర్వకంగా కలిసిన అనంతపురం టిడిపి బీసీ సెల్ పార్లమెంటు అధ్యక్షులు ఆవుల కృష్ణయ్య పుష్పగుచ్ఛం అందజేసి ఆయనను సన్మానించారు. ఈ సందర్భంగా ఆవుల కృష్ణయ్య మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి కురవల సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. ఆయన సానుకూలంగ్గా స్పందించి కురబలు ఎదుర్కొంటున్న సమస్యలపై తన వంతు కృషి చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కురవ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బోరంపల్లి ఆంజనేయులు, రాష్ట్ర కార్యదర్శి బ్యాళ్ల నాగేంద్ర, నాగరాజు రాము తదితరులు పాల్గొన్నారు.



# మరమ్మతు పనులు త్వరితగతిన పూర్తి చేయాలి..!

**జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్..!**

**ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి కలెక్టర్ ఆకస్మిత తనిఖీ...!**

**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో మరమ్మతుపనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ వైద్య అధికారులకు సూచించారు. శుక్రవారం వికారాబాద్ పట్టణ కేంద్రంలోని ఏరియా ఆసుపత్రిని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఆసుపత్రి అవసర విభాగాలను ఏర్పాటు చేసుకొని ప్రజలకు వైద్య సేవలను అందించే విధంగా ఆసుపత్రి తీర్చిదిద్దుకునేలా చర్యలు తీసుకోవాలని అధికారుల కు సూచించారు. ఆసుపత్రిలో మరమ్మత్తులు పంచాయతీ రాజ్ ఇఇ ఉమేష్ కుమార్ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం శివారెడ్డి పేటలో గల గోదామును జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ పరిశీలించారు. నిరుపయోగంగా ఉన్నగోదాముకు సంబందించి మరమ్మత్తు పనులను పూర్తి చేసి ఉపయోగములోకి తీసుకు రావాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సుధీర్,డిఆర్డిఎ శ్రీనివాస్,పిఆర్ఇఇ ఉమేష్,డాక్టర్ జ్యోత్స్న, తదితరులు పాల్గొన్నారు.

## భవిష్య నిధితో బహుళ ప్రయోజనాలు

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకముగా చేపట్టిన వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా శుక్రవారము రోజున నగరపాలక సంస్థ మీర్పేట్ పరిధిలో అవుట్సోర్సింగ్ కార్మికులకు భవిష్య నిధి, కార్మిక రాజ్య భీమా సంస్థ ఆద్వర్యంలో మున్సిపల్ యందు పని చేయుచున్న శానిటేషన్, ఎలెక్ట్రికల్, వాటర్ మ్యాన్, ఆఫీసు స్టాఫ్ కి భవిష్య నిధి, కార్మిక రాజ్య భీమా సంస్థ సంస్థ నుంచి వచ్చే ప్రయోజనాలు వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జ్ఞానేశ్వర్, అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ నాగేందర్ రెడ్డి, ఇంచార్జి స్యానిటరి ఇన్స్పెక్టర్ నరసింహ, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ రాము, ఎన్ఫోర్స్మెంట్ ఆఫీసర్ పెండ్యాల రాంబాబు, భవిష్య నిధి ఆఫీసర్ నరసింహ, కార్మికరాజ్య భీమా సంస్థ బ్రాంచ్ మేనేజర్ రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.







# అక్టోబర్ నాటికి రెడ్లకుంట లిఫ్ట్ ఇరిగేషన్ పూర్తి చేయాలి

**కోదాడ, జూన్ 27 ( క్రైమ్ మిర్రర్):** కోదాడ:అక్టోబర్ నాటికి ఎత్తి పోతల పథకం పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొని రావాలని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం కోదాడ మండలం రెడ్లకుంట గ్రామంలో నిర్మించే రెడ్లకుంట ఎత్తి పోతల పథకం పనులను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, కోదాడ శాసన సభ్యురాలు ఉత్తమ్ పద్మావతి రెడ్డి లతో కలిసి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎక్కువ మిషనరీ, మనుషులను ఏర్పాటు చేసుకొని పనులు త్వరగా పూర్తి చేయాలని ఇరిగేషన్ అధికారులని కాంట్రాక్టర్ ని ఆదేశించారు. ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షుడు వరప్రసాద్ రెడ్డి, ఇరిగేషన్ సి ఈ రమేష్ బాబు, డి ఈ శివ ధర్మ తేజ, సత్యనారాయణ ఆర్ %డ% బి ఎస్ ఈ సీతారామయ్య, డి ఈ రమేష్, మాజీ సర్పంచ్ సాదినేని లీల అప్పారావు, మాజీ ఎంపీపీ మల్లెల రాణి, బ్రహ్మయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు లక్ష్మణరావు, లారీ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు కనగాల నాగేశ్వరరావు, సొసైటీ డైరెక్టర్ గునుగుంట్ల శ్రీనివాసరావు, గ్రామ కార్యదర్శి నాగలక్ష్మి కిట్టు, సూర్యం, మందలపు శేషు, ఎస్కె లతీఫ్ ,రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం అధ్యక్షునిగా 4వ సారీ ఏకగ్రీవంగా ఎన్నికైన మంచాల జంగయ్య



**సంస్థాన్ నారాయణపూర%శీ%, జూన్ 27(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూర్ మండల జనగాం పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం అధ్యక్షునిగా 4వ సారీ మంచాల జంగయ్యని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. డైరెక్టర్లుగా కొండూరి ముత్యాలు, కొండూరి యాదగిరి,బైకని ఐలయ్య, బెల్లంకొండ నర్సింహా, వేమిరెడ్డి రామిరెడ్డి, కొండూరు చంద్రమ్మ, మంచాల నర్సింహా, బొద్రబోయిన శ్రీను, భొద్రబోయిన ఎల్లయ్యల ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారి మామిళ్ళ గోపాల్ రెడ్డి, కోండురి స్వామి తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య సామాగ్రి స్కాం పై ఆర్టీఐ దరఖాస్తు...!

**దుబారా పై అధికార పార్టీ మౌనం విడ్డూరం..!**

**మున్సిపల్ మాజీ కౌన్సిలర్ సంగీత ఠాకూర్...!**



**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** తాండూరు మున్సిపల్లో పారిశుద్ధ్య కార్మికుల కోసం కొనుగోలు చేసిన వస్తువులు,సామాగ్రి కొనుగోలు స్కాంలో నిజాలు తేల్చేందుకు పోరాటం చేయడం జరుగుతుందని మాజీ కౌన్సిలర్ సంగీత అజయ్ సింగ్ ఠాకూర్ అన్నారు. శుక్రవారం వికారాబాద్ జిల్లా తాండూర్ లో ఆమె మీడియాతో మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు రూ.50లక్షలు వెచ్చించి వస్తువులు, నూనె,సామాగ్రి కొనుగోలు విషయంలో దుబారా జరిగిందని ప్రచారం జరుగుతుందని తెలిపారు. దీనిపై పూర్తి సమాచారం అందించాలని మున్సిపల్ అధికారులకు ఆర్టీఐ ద్వారా దరఖాస్తు చేయడం జరిగిందన్నారు. గత కౌన్సిల్ సమావేశంలో ఇదే వి షయంపై కార్మికులకు వస్తువులు కొనుగోలు చేసేందుకు రూ. 40లక్షలతో అంశాన్ని ప్రవేశ పెడితే..ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సమక్షంలో వ్యతిరేకించడం జరిగిందని గుర్తు చేశారు.తాజాగా రూ.40లక్షలు కాకుండా రూ.10లక్షలు పెంచి రూ.50లక్షలతో కొనుగోలు చేయడం ఆశ్చర్యానికి గురిచేసిందన్నారు. రూ.300ల చీరను రూ. 1800లు వెచ్చించినట్లు, గత సంవత్సరం మిగిలిన పాత సామాగ్రిని కలిపి నిధులు దుబారా చేసినట్లు ఆరోపణలు వచ్చాయని తెలిపారు. దీనిపై పూర్తి వివరాలు సేకరించేందుకు ఆర్టీఐ వేయడం జరిగిందని, కార్మికులకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామన్నారు. ఈ అవినీతిపై అధికార పార్టీ నాయకులు స్పందించకపోవడం విడ్డూరమన్నారు. ఎమ్మెల్యే స్పందించి దుబారా ఖర్చు విషయంలో చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# రాచకొండలో రిజర్వాయర్ ను ఏర్పాటు చేసి కృష్ణా నీటిని అందించాలి



- బీజేపీ ని నిరోధించడానికే ఇతరులతో కలిసి వెళ్ళాం.
- నక్సలైట్లు ఆయుధాలు విడి జనంలోకి రావాలి.
- సిపిఐ జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకట్ రెడ్డి.

**సంస్థాన్ నారాయణపూరం, జూన్ 27(క్రైమ్ మిర్రర్):** డిండి లిఫ్ట్ ఇరిగేషన్‌లో భాగంగా శివన్నగూడెంలో నిర్మించిన చర్లగూడెం ప్రాజెక్టు నుండి లిఫ్ట్ ద్వారా రాచకొండలో రిజర్వాయర్ ఏర్పాటుచేసి సంస్థాన్ నారాయణపురం, చౌటుప్పల్ మండలాలకు సాగునీరు అందించాలని సిపిఐ జాతీయ సభ్యులు పల్లా వెంకట్ రెడ్డి డిమాండ్ చేశారు. యాదాద్రిభువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల మహాసభను మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించారు.ఈ మహాసభకు సిపిఐ జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకట్ రెడ్డి,ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు ముఖ్య అతిదులుగా హాజరై పాల్గొన్నారు. ఈ సందర్భంగా పల్లా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ...చంద్రబాబు, నితీష్ కుమార్ బీజేపీ వ్యతిరేక ఫ్రంట్ లో పనిచేశారని కానీ ప్రస్తుతం వారి మద్దతుతోనే బిజెపి ప్రభుత్వం కేంద్రంలో అధికారంలోకి వచ్చిందని అన్నారు.అధికారం కోసం పార్టీలు మారుతున్నారని ఆయన గుర్తుచేశారు.లెఫ్ట్ పార్టీలు కలిసి ఒకే జెండా ఒకే గుర్తుతో ముందుకు పోవాలని అభిప్రాయపడ్డారు.కమ్యూనిస్ట్ లు ఐక్యం ఐతే ప్రజలు అంతా మన వైపు ఉండే అవకాశం ఉందని అన్నారు.ప్రపంచ దేశాలలో కమ్యూనిస్ట్ లే కీలంకంగా ఉన్నారని గుర్తు చేశారు.ప్రజావిశ్వాసం పొందెందుకు కమ్యూనిస్ట్ లు అంత ఏకం కావాలని పిలుపునిచ్చారు.ఆయుధాలు వదిలి నక్సలైట్లు జనంలోకి వచ్చి పోరాడాలని పిలుపునిచ్చారు.వామపక్ష పార్టీల ఐక్యత కోసం నక్సలైట్లు పని చేయాలన్నారు. అనంతరం ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ... మునుగోడు నియోజకవర్గానికి సాగునీరు అందించే శివన్నగూడెం ప్రాజెక్టును పూర్తిచేసి సంస్థాన్ నారాయణపురం, చౌటుప్పల్ మండలాలకు కృష్ణ సాగునీటిని అందించాలని డిమాండ్ చేశారు. అయోధ్య పేరు చెప్పే అధికారంలోకి వచ్చిన బిజెపి చరిత్ర లేని పార్టీ అని విమర్శించారు. మావోయిస్టుల ఏరివేత లక్ష్యంగా బిజెపి ప్రభుత్వం క్రూరంగా వ్యవహరిస్తుందని చనిపోయిన నక్సలైట్ల శవాలను కూడా కుటుంబ సభ్యులకు ఇవ్వకుండా రాక్షసంగా ప్రవర్తిస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అన్నియ్య హామీలను నెరవేర్చే బాధ్యత ఆ ప్రభుత్వంపై ఉందని,ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే టిఆర్ఎస్ ప్రభుత్వం చెప్పినట్లే ప్రజలు బుద్ధి చెప్తారని అన్నారు.ఈ మహాసభలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చునగోని గాలయ్య, యానాల దామోదర్ రెడ్డి,బొల్లమోని సత్యనారాయణ, మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, ఏఐటీయుసీ జిల్లా కార్యదర్శి ఇమ్రాన్,మండల సహాయ కార్యదర్శులు చిలువేరు అంజయ్య, పొట్ట శంకరయ్య, కలకొండ సంజీవ, నాయకులు జగన్, కందుల లింగమ్మ, దేశిడి నరేందర్ రెడ్డి, రుద్ర రాములు, పల్లె మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.







## ఎమ్మెల్యే ఆధ్వర్యంలో సీనియర్ జర్నలిస్ట్ జన్మదిన వేడుకలు

**కోదాడ జూన్ 27 ( క్రైమ్ మిర్రర్):** జర్నలిస్టు వృత్తికి వన్నె తేస్తున్న వెంకటరత్నం... ఎమ్మెల్యే పద్మావతి రేడ్డి జర్నలిస్టుగా ప్రజా దీవెన దినపత్రిక ఇంచార్జ్ బంక వెంకటరత్నం సేవలు ప్రశంసనీయమని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రేడ్డి అన్నారు. శుక్రవారం కోదాడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వెంకటరత్నం జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపి మాట్లాడారు. ఆరు పదుల వయసు దాటిన అవిశ్రాంతంగా ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉండే బాధ్యతమైన జర్నలిస్టు వృత్తిలో ఉంటూ వెంకటరత్నం సేవలు అందిస్తున్నారని కొనియాడారు. వెంకటరత్నం ని ఆదర్శంగా తీసుకొని విలేకరులు జర్నలిస్టు వృత్తికి వన్నె తేవాలన్నారు. వెంకటరత్నం నిండు నూరేళ్లు జర్నలిస్టుగా సేవలందించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి కేక్ తినిపించి అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ యూనియన్ నాయకులు కారింగుర అంజన్న గౌడ్, సోంపం గణేష్, పెడమర్తి గాంధీ, మాతంగి సురేష్, కాసర్ల సత్యరాజు, వేపూరి సుధీర్, కుడుముల సైదులు, సంపత్, వాసు, ఆళ్లూరి చరణ్, శివ, సైదులు,నజీర్

## ఇందిరమ్మ ఇళ్లకు భూమిపూజ

మిర్యాలగూడ, జూన్ 27 (క్రైమ్ మిర్రర్): మిర్యాలగూడ మండలం సుబ్బారెడ్డిగూడెం గ్రామపంచాయతీలో నూతన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శుక్రవారం భూమిపూజ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక లబ్ధిదారులు పాల్గొని భావోద్వేగంతో స్పందించారు."గత 10 ఏళ్ల బిఆర్ఎస్ పాలనలో పేదలకు ఒక్క ఇల్లు ఇవ్వకుండా ఇబ్బందులు పెట్టారు. ఇప్పుడు సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఆశీర్వాదంతో మా కల నిజమవుతోంది" అని వారు అన్నారు. పేదవాడికి కూడు %-% గూడు కావాలన్న అభిమతంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వెళ్తోందని పేర్కొన్నారు.ఇందిరమ్మ రాజ్యం బడుగు, బలహీన వర్గాల కోసం నిరంతరం పనిచేస్తోందని నేతలు పేర్కొన్నారు. కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ యమునా, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండ్రెడ్డి బుచ్చిరెడ్డి, సీనియర్ నాయకులు వంగాల కృష్ణారెడ్డి, తిప్పన రామ్ రెడ్డి, తిప్పన రవీందర్ రెడ్డి, జెట్టి చంద్రయ్య, మంద సైదులు, గ్రామ కార్యదర్శి రేవతి, పోలే రవి, మట్టయ్య, కూరాకుల నాగరాజు, సత్యం, రామంజి వినయ్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.



# 'సొంతింటి కల' నెరవేరేది ఎప్పుడు?

**- లబ్ధిదారుల ఎంపికలో అవకతవకలు**

**- అమలులో జాప్యం..ఆందోళనలో లబ్ధిదారులు**



**క్రైమ్ మిర్రర్, మహాదేవ్ పూర్ ప్రతినిధి:** తెలంగాణలో ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలు రెండు వైపులా సవాళ్లను ఎదుర్కొంటోంది. ఒకవైపు, అనర్హులకు ఇళ్లు దక్కుతున్నాయని, అర్హులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని నిరసనలు వెల్లువెత్తుతున్నాయి. అర్హులను పక్కనపెట్టి ఇండ్లు ఉన్న వారిని ఎలా ఎంపిక చేస్తారని ప్రజల ప్రశ్నించిన అధికార పార్టీ నాయకుల నుంచి ఎలాంటి స్పందన లేదు. పేదల సొంతింటి కలను నెరవేర్చే లక్ష్యంతో ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రారంభించినప్పటికీ.. లబ్ధిదారుల ఎంపిక విషయంలో అవకతవకలు జరుగుతున్నాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పలుచోట్ల అర్హులైన లబ్ధిదారులను విస్మరించి అనర్హులకు ఇళ్లు కేటాయిస్తున్నారని ప్రజలు ఆందోళనలు, నిరసనలు వ్యక్తం చేస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లోనైతే అర్హులైన పేదలు ఇళ్లు దక్కలేదనే మనస్థాపంతో ఆత్మహత్యలకు కూడా పాల్పడుతుండటం పరిస్థితి తీవ్రతను తెలియజేస్తోంది. ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక పారదర్శకంగా నిర్వహించాలంటూ ప్రతిపక్ష నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. అధికార పార్టీ నాయకుల అండదండలతో లబ్ధిదారుల ఎంపిక జరిగితే వ్యతిరేక నిరసనలు తప్పవంటూ ప్రజల తరఫున ప్రతిపక్ష నాయకులు హెచ్చరిస్తున్నారు.

# క్రైమ్ మిర్రర్ కథనానికి స్పందన....

# వైద్య శాఖ అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష

- మండల కేంద్రాల్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆధునీకరించుకోవాలి
- ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి
- పతి గ్రామపంచాయతీలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం
- ప్రభుత్వ డాక్టర్లు సిబ్బంది బాధ్యతగా పనిచేయాలి





పాలకులు మారిన మునుగోడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మారదా...!

- పేరుకేనా..నియోజికవర్గ కేంద్రం.. ఆరోగ్య కేంద్రం పట్టించుకోరా
- ఎమ్మెల్యే గారు ఆరోగ్య కేంద్రం జర పట్టించుకోండి
- 30 పడకలు లేనట్లేనా
- రోగులకు అందని సరియైన వైద్యం
- సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్న రోగులు
- పాలకులు మారిన మారని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం
- కనీసం 30 పడకలు వచ్చేనా

మునుగోడు క్రైమ్ మిర్రర్ : మునుగోడు మండల కేంద్రంలో ఉన్నటువంటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అరకొర వసతులతో నిండుకొని ఉంది..కనీస సౌకర్యాలు లేక ప్రజలు రోగులు అనేక ఇబ్బందులు పడుతున్నారు..త్రాగడానికి మంచినీరు లేక , మూత్ర శాలలు లేక అనేక ఇబ్బందులు ...రక్త నమూనాలు పరీక్షలు చేయడానికి సరిపడా కిట్లు లేక రోగులు ప్రైవేట్ అస్పత్రిని సంప్రదించాల్సి వస్తుంది..ప్రస్తుతం వున్న బెడ్ మంచాలు సరిగా లేక అరకొర వసతులతో ఇబ్బందులు ...

ఎదురుచూస్తున్నారు..పాలకులు మారిన మునుగోడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మారకపోవడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు..అసలు ఆరోగ్య కేంద్రములో డాక్టర్లు సిబ్బంది సమయపాలనకు సంబంధం లేనట్లు,,,ఎవరికివారే యమునా తీరుగా వ్యవహరిస్తున్నట్లు చర్చగా మారింది..అసలు కన్నెత్తి చూడని పై అధికారులపై ప్రజలు మండిపడుతున్నారు... అస్పత్రి పరిసరాలు మొత్తం పిచ్చి చెట్లతో నిండుకొని వున్న కనీసం పట్టించుకోకుండా వ్యవహరిస్తున్న అధికారులు..నిర్మానుష్యంగా మారుతున్న అస్పత్రి పరిసరాలు..అస్పత్రి వెనకాల దుర్గంధం ...

ఇబ్బందులు పడుతున్నారు..నియోజకవర్గం కేంద్రమైన మునుగోడు ప్రాథమిక ఆరోగ్యా కేంద్రములో అరకొర వసతులు వుండటంతో అనేక ఇబ్బందులు ...స్థానిక ఎంఎల్ఏ గారు పట్టించుకొని అస్పత్రిలో సౌకర్యాలు కల్పించాలని,,కనీసం 30 పడకల అస్పత్రి ఏర్పాటు చేసి ప్రజలకు డాక్టర్లు నిరంతరం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని,ఉన్నత అధికారులు పర్యవేక్షణ చేసేలా చర్యలు తీసుకోవాలని ఎంఎల్ఏ ను మునుగోడు మండల ప్రజలు కోరుతున్నారు..

**మునుగోడు (క్రైమ్ మిర్రర్ ప్రతినిధి) :** పాలకులు మారిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మారదా అనే శీర్షికతో క్రైమ్ మిర్రర్ దినపత్రికలో శుక్రవారం ప్రచురించిన కథనానికి స్పందన . శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వైద్య అధికారులతో,మునుగోడు నియోజకవర్గ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల డాక్టర్లతో రివ్యూ నిర్వహించి పలు సూచనలు చేశారు.. ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో నాణ్యమైన వైద్యం అందుతుందని బాగా చూస్తున్నారని ప్రజల్లో నమ్మకం గలిగేలా ప్రతి ప్రభుత్వ డాక్టర్ హాస్పిటల్ సిబ్బంది పనిచేయాలన్నారు.. మునుగోడు నియోజకవర్గం లో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రుల్లో నార్మల్ డెలివరీ అయ్యేలా చూడాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించే బాధ్యత నాదని ప్రతి ఒక్కరికి నాణ్యమైన ట్రీట్మెంట్ అందించి ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజల్లో నమ్మకం కలిగించే బాధ్యత మీది అన్నారు.. ప్రభుత్వ ఆసుపత్రిలో సాధారణ ప్రసవ సంఖ్య పెంచాల్సిన అవసరం ఉంది అని, భవిష్య త్తులో ప్రతి వ్యక్తి హెల్త్ రీకార్డు నమోదు చేయాలని సూచించారు..ప్రతి గ్రామపంచాయతీలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉండేలా ప్రయత్నిస్తామన్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే వారికి నాణ్యమైన వైద్యం అందించాలని, మౌలిక వసతులు కల్పించే బాధ్యత నాదని భరోసా ఇచ్చారు.. యాదాద్రి భువనగిరి జిల్లా డిఎంహెచ్వో మనోహర్, నల్గొండ డిప్యూటీ డిఎంహెచ్ఓ వేణుగోపాల్ రెడ్డి, దేవరకొండ ఇంచార్జ్ కళ్యాణ్ చక్రవర్తి ,చౌటుప్పల్ డిప్యూటీఎంహెచ్ఓ యశోద, వివిధ మండలాల మెడికల్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

## ఆర్ కృష్ణయ్య ను సన్మానించిన పెంబల్ల జానయ్య

**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** బిసి సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య బీజేపీ నుండి రాజ్యసభ సభ్యుడుగా ఎన్నికయిన సందర్భంగా మునుగోడు బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు పెంబళ్ల జానయ్య ఆధ్వర్యములో హైదరాబాదులో ఘనంగా సన్మానించారు.. నీలా వెంకటేశ్వర్లు, మాధగొని నరేందర్ గౌడ్,అంజయ్య, కడారీ నర్సింహ,మల్లేష్,పాల్గొన్నారు..



# విద్యను వ్యాపారంగా మారుస్తున్న ప్రైవేట్ పాఠశాలలు.. ఎస్ఎఫ్ఐ ధ్వజం

**మిర్యాలగూడ, క్రైమ్ మిర్రర్ జూన్ 27:** మిర్యాలగూడ పట్టణంలోని నారాయణ స్కూల్ పాఠశాలలో అనుమతి లేకుండా పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్ అమ్మకాలు జరుగుతున్నాయని గుర్తించిన ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం నేతలు శుక్రవారం ఆ పాఠశాల వద్ద ఆందోళనకు దిగారు. వారు స్కూల్ బుక్స్ రూమ్‌ను పరిశీలించగా, అనేక పుస్తకాలు ఇష్టానుసారంగా అమ్ముతున్న విషయం వెల్లడైంది. ఈ ఘటనపై వెంటనే స్పందించిన ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షుడు మూడవత్ జగన్ నాయక్ నేతృత్వంలో బుక్స్‌ను స్కూల్ బయటకు తీసి ధర్నా నిర్వహించారు. సమాచారం అందుకున్న విద్యాశాఖ అధికారుడు (ఎంఈఓ) ఎల్. బాలునాయక్ సంఘటనా స్థలానికి చేరుకొని అక్కడున్న పాఠ్యపుస్తకాలు,నోట్‌బుక్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా జగన్ నాయక్ మాట్లాడుతూ, "విద్య హక్కు చట్టాన్ని అమలు చేయాల్సిన పాలకులు వ్యాపార దృక్పథంతో వ్యవహరిస్తున్నారు. విద్యను వ్యాపారంగా మలుస్తున్నారు. ఇది తీవ్రంగా వ్యతిరేకించదగిన అంశం" అని అన్నారు. మిర్యాలగూడలో ఇలాంటి అనుమతి లేని పాఠ్యపుస్తకాల విక్రయాలు మరికొన్ని ప్రైవేటు పాఠశాలల్లోనూ జరుగుతున్నాయని సమాచారం ఉందని



ఆయన తెలిపారు. తక్షణమే అధికారులు స్పందించి అన్ని పాఠశాలల్లో తనిఖీలు నిర్వహించి ఈ రకమైన కార్యకలాపాలను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ దామరచర్ల మండల కార్యదర్శి వీరన్న, డివిజన్ కమిటీ సభ్యులు బన్నీ,మోహన్, సాయి,చరణ్, తరుణ్ పాల్గొన్నారు.

# కాలనీల రోడ్లన్నీ డ్రైనేజీ నీటి మయం





**పెరుగుతున్న దోమల బెడదపట్టించుకోని అధికారులు, సిబ్బంది**

**గండిపేట్(క్రైం మిర్రర్):** ప్రజా అవసరాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాలు కల్పించడంలో అధికారులు పూర్తిగా విఫలమవుతున్నారు. బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సిరి ఎన్‌క్లేవ్, వైష్ణవి విహార్ లైన్‌లో రోడ్డుపై మురుగునీరు ఏరులైపారుతుంది. దీంతో నడిచేందుకు సైతం వీలు లేకుండాపోయి ప్రజలు నానా అవసర్తలకు గురవుతున్నారు. డ్రైనేజీ వ్యవస్థను ఆధునీకరించడ లేదు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా డ్రైనేజీల పైపులైన్ ఏర్పాటు చేయకపోవడంతో వరద నీరు మొత్తం రోడ్లపై పారుతుంది. దుర్గంధభరితంగా రోడ్లు... డ్రైనేజీ నీరంతా రోడ్లపై పారుతుండడంతో ఈ కాలనీలు పూర్తిగా దుర్గంధభరితంగా మారుతున్నాయి. ప్రజలు ఇళ్లల్లో సైతం ఉండలేని దుస్థితి నెలకొంటుంది. దుర్గంధభరితంగా మారుతున్న కాలనీలలో దోమల బెడద అధికమవుతుంది. సమస్యలపై అధికారులకు విన్నవించిన, వినతిపత్రాలు సమర్పించి ఏ ఒక్కరు స్పందించడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. కొత్తగా కాలనీలు వెలుస్తున్న అధికారులు జనాభాకు అనుగుణంగా అవసరాలను కల్పించడం లేదని స్థానికులు వెల్లడిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి డ్రైనేజీలు పొంగకుండా నూతన పైపులైన్ వ్యవస్థను వేసి ప్రజల కష్టాలను తీర్చాలని కోరుతున్నారు.





# నిబంధనలకు విరుద్ధంగా పుస్తకాల విక్రయం

**నారాయణ స్కూల్ పై విద్యాశాఖ చర్య**

**మిర్యాలగూడ, జూన్ 27 (క్రైమ్ మిర్రర్):** ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పాఠ్యపుస్తకాలు, స్కూల్ సామాగ్రి విక్రయిస్తున్న నారాయణ హైస్కూల్‌పై విద్యార్థి సంఘాల ఫిర్యాదు నేపథ్యంలో మండల విద్యాధికారి ఎల్. బాలునాయక్ శుక్రవారం స్కూల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీల్లో పాఠశాలలో అనుమతి లేకుండా పుస్తకాలు, నోటుపుస్తకాలు, టైలు, బెల్టులు, ఐడీ కార్డులు విక్రయిస్తున్నట్లు నిర్ధారణ అయినట్టు ఆయన తెలిపారు. వెంటనే వాటిని ఉంచిన గదిని సీజ్ చేశారు. ఈ వ్యవహారంపై పాఠశాల యాజమాన్యంపై తగిన చర్యలు తీసుకోవాలంటూ జిల్లా విద్యాశాఖ అధికారికి నివేదిక సమర్పించానని ఎమ్.ఈ.ఓ వెల్లడించారు. విద్యార్థులపై అధిక భారంగా మారుతున్న పాఠశాలల ప్రయివేటు సామాగ్రి విక్రయం అంశంపై తక్షణమే చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

# ప్రజలకు మేమున్నామనే భరోసా కల్పించడానికే ఫ్లాగ్ మార్చ్...!

**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** ప్రజలకు సెన్స్ ఆఫ్ సెక్యూరిటీతో పాటు మేమున్నామనే భరోసా కల్పించడానికే ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్నట్లు డవిఎస్పీ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం వికారాబాద్ జిల్లా పరిగి పోలీస్ స్టేషన్ నుండి గాంధీ చౌక్,బహార్ పేట్, ఖాన్ కాలనీ, టీచర్స్ కాలనీ, బస్టాండ్ రోడ్డు వరకు రాపిడ్ యాక్షన్ ఫోర్స్,జిల్లా క్యూఆర్టీ,పరిగి పోలీస్ సిబ్బందితో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ శ్రీనివాస్ మాట్లాడుతూ. పోలీస్ శాఖ ప్రజలకు నిరంతరం వెన్నంటి ఉన్నామని చెప్పడం, వారికి పోలీస్ వ్యవస్థ పై మరింత నమ్మకం కల్పించడానికే కవాతు నిర్వహించినట్లు చెప్పారు. ప్రజలు ఎలాంటి సమస్యలు ఎదురైనా,శాంతి భద్రతలకు విఘాతం కలిగే పరిస్థితులు ఏర్పడినా నిర్భయంగా పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. పోలీసు వ్యవస్థ ప్రజలకు రక్షణ కల్పించడం, శాంతియుత వాతావరణం నెలకొల్పడమే లక్ష్యంగా నిరంతరం ప్రజలకు సేవలందిస్తున్నదని చెప్పారు. ప్రజలకు రక్షణ కల్పిస్తూ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా పని చేసే పోలీసులకు ప్రజలు తమవంతు సహకారం అందించాలని కోరారు. సమస్యాత్మక ప్రాంతాలలో ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు పోలీసులు నిరంతరం వారి వెన్నంటి ఉంటారన్న భరోసా కల్పించడం లక్ష్యంగా పోలీసులు పని చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిగి సీఐ శ్రీనివాస్ రెడ్డి,ఎస్సై సంతోష్ కుమార్,ఆర్ఏఎఫ్ అధికారం, అసిస్టెంట్ కామాండెంట్ జితేందర్, నందువార్, రాంచందర్, ఇన్స్పెక్టర్ రవీందర్ రోషన్, తదితరులు పాల్గొన్నారు.

